# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్

16-8-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 144

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం

### అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం

### సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం

భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూపగలమన్నారు.

- యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి
- దానితోనే దేశ అభివృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
- ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే




## ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ

- వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ
- తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన
- పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు

న్యూఢిల్లీ,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు.

- మిగతా 2,3వ పేజీలో



## నేడు తెరుచుకోనున్న శబరిమల ఆలయం

తిరువనంతపురం,ఆగస్ట్15 : కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు

## కృష్ణా–గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు



**సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.. 31 నెలల కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి**

- తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం
- అధికారంలోకి రాగానే 2లక్షల రుణామఫీ చేపట్టాం
- గోల్కొండలో జెండా ఎగరేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం..

- మిగతా 2,3వ పేజీలో



### అర్హులందరికీ పెన్షన్లు

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమం
- నిరుద్యోగులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావాలి
- బీఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మొద్దు
- ఇందిరమ్మ ఇండ్లున్న గ్రామాల్లోనే మేం ఓట్లడుగుతాం
- డబుల్ బెడ్‌రూం ఇండ్లున్న గ్రామాల్లోనే బీఆర్ఎస్ అడగాలి
- గతంలో బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు తిన్నారు
- అక్కాచెల్లెళ్లకు ఈసారి చిలకపచ్చ రంగు చీరలు పంపిస్తా
- స్మార్ట్ రేషనకార్డుల పంపిణీ సభలో సీఎం రేవంతరెడ్డి

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## చుట్టూ ఉచ్చు!



- హై కమాండ్ కు భారీగా ఫిర్యాదులు
- తెర వెనుక రేవంత్ భారీ స్కెచ్
- మిగతా సీనియర్ల కట్టడికి పావులు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై వేటు తప్పదా? పార్టీలో ఆయన వ్యతిరేకవర్గం పట్టు బిగిస్తోందా? ఇప్పుడు రాజగోపాల్ రెడ్డి ని సాగనంపడమే ఆ వర్గం ముఖ్య ఉద్దేశ్యమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రాజగోపాల్ రెడ్డి నోటి వెంట నిత్యం ఇతర పార్టీ వారి పెత్తనం అన్నమాట వస్తోంది. అది కచ్చితంగా రేవంత్ రెడ్డి అండ్ శిబిరంపైనే అనేది బహిరంగ రహస్యమే.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన తనకు కనీసం మంత్రి పదవి రాలేదు. కానీ రేవంత్ రెడ్డి ఏకంగా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీ.

- మిగతా 2వ పేజీలో

## గోషామహల్ బరిలో బిజెపి మహిళా నేత!

- రంగంలోకి మాధవి లత
- గత ఎన్నికల్లో హైదరాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓటమి
- తాజాగా రాజా సింగ్ స్థానంలో ఆమె ఎంపిక



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** గోషామహల్ పై బిజెపి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిందా? ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని సిద్ధం చేసే పనిలో ఉందా? ఇక రాజాసింగ్ కు దారులు మూసుకుపోయినట్టేనా? మహిళా నేత ను దాదాపు ఖరారు చేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.

- మిగతా 2వ పేజీలో



## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి బంపర్ ఆఫర్!

### వచ్చే ఎన్నికల్లో ఎంపీగా బరిలో దింపేందుకు జగన్ నిర్ణయం

### కర్నూలు కానీ.. నంద్యాల నుంచి కానీ పోటీకి అవకాశం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా చాలామందికి అవకాశాలు కల్పించారు. పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి చాలామంది నేతలు వైసీపీలో ఎదిగారు. 2019లో అయితే 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది

- మిగతా 2వ పేజీలో



## ఏపీ కాంగ్రెస్ పగ్గాలు జీవీ హర్ష కుమార్‌కు..!

- వైయస్ షర్మిల కు హై కమాండ్ షాక్
- మారిన పరిస్థితుల నేపథ్యంలో దళిత నేత వైపు మొగ్గు
- త్వరలో మార్పు ఆదేశాలు



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఏపీలో కాంగ్రెస్ అధ్యక్ష మార్పు ఉంటుందా? షర్మిల ను పక్కన పెడతారా? ఏఐసీసీలోకి తీసుకుంటారా? అలా అయితే పిసిసి అధ్యక్ష పదవి ఎవరికి కట్టబెడతారు?? ఏపీలో దీనిపైనే చర్చ నడుస్తోంది. అయితే ప్రముఖంగా అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ పేరు వినిపిస్తోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారు హర్ష కుమార్.. మొన్న ఆ మధ్య జగన్మోహన్ రెడ్డితో చర్చలు జరిపినట్లు ప్రచారం నడిచింది.

- మిగతా 2వ పేజీలో

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చుట్టూ ఉచ్చు!

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ. దానిని ఊహించుకుని తీవ్ర అసహనానికి లోనవుతున్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. అయితే పదేపదే ఆ వ్యాఖ్యలు చేస్తుండడంతో రేవంత్ శిబిరం ఆగ్రహంతో ఊగిపోతోంది. అందుకే పార్టీ లైన్ దాటితే రాజగోపాల్ రెడ్డి పై వేటు వేయాలని పార్టీ హై కమాండ్ పై ఒత్తిడి పెంచుతోంది.

**కోమటిరెడ్డి బ్రదర్స్ టార్గెట్..**

కొద్ది రోజుల కిందట ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొంతమంది ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి బ్రదర్స్ పై తిరుగుబాటు చేయడం వెనుక పెద్దల హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. రిజర్వుడు నియోజకవర్గాల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ పెత్తనం ఏంటని కొంతమంది ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ఇకనుంచి అటువంటి దానికి సహించేది లేదు అని హెచ్చరించారు. తమకు సీఎం రేవంత్ అండదండలు ఉన్నాయి అన్నట్టు వారు మాట్లాడారు. తద్వారా ఈ తిరుగుబాటు వెనుక పెద్దలు ఉన్నారని స్పష్టంగా అర్థం అవుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీలో ధిక్కార స్వరాలను తొక్కి పెట్టాలన్న ఆలోచనలో ఉన్నారు రేవంత్ రెడ్డి. అందులో భాగంగానే కోమటిరెడ్డి బ్రదర్స్ పై గురి పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి.

**సీనియర్లు వ్యతిరేకం..**



వాస్తవానికి రేవంత్ రెడ్డి రాకను కాంగ్రెస్ పార్టీ సీనియర్లు విపరీతంగా వ్యతిరేకించారు. కానీ రేవంత్ కాంగ్రెస్లో ప్రవేశించడమే కాదు అంచలంచలుగా ఎదగడం ప్రారంభించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఇలా చాలా వేగంగా ఎదిగారు. కానీ కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవుల కోసం ఎదురుచూస్తున్న వారు అంత సులువుగా పదవి అందుకోలేకపోయారు. ఆ జాబితాకు చెందిన వారే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఎక్కడినుంచో బయట పార్టీ నుంచి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారు.. తమలాంటి వారికి ఎందుకు ఇవ్వడం లేదు అనేది ఆయన వాదన. ఆపై ఒకే ఇంట్లో ఇద్దరికి పదవులు ఇస్తే తప్పేంటి అని కూడా ప్రశ్నించడం ద్వారా తనలో ఉన్న అసహనాన్ని బయట పెట్టుకున్నారు. పదవి ఇవ్వాల్సిందేనని తేల్చి చెబుతున్నారు.

## గ్రౌండ్ వర్క్ సిద్ధం..

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై గురిపెట్టడం ద్వారా మిగతా సీనియర్లను తన చెప్పు చేతల్లోకి తీసుకోవాలని రేవంత్ భావిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై వేటు వేయించే ప్రయత్నంలో రేవంత్ ఉన్నట్టు ప్రచారం నడుస్తోంది. అందుకు సంబంధించి గ్రౌండ్ వర్క్ అంతా సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒక్క రాజగోపాల్ రెడ్డి పై వేటు వేయడం ద్వారా.. కాంగ్రెస్ పార్టీలో ఇకముందు ధిక్కారస్వరాలకు బ్రేక్ వెయ్యవచ్చు అనేది ఆలోచన. అయితే ఈ విషయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యతిరేకవర్గం బాగానే పనిచేస్తోంది. ఇప్పటికే ఆయనపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. మొత్తానికైతే తెలంగాణ కాంగ్రెస్ లో రేగిన ఈ వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి.



# అర్హులందరికీ పెన్షన్లు

రాష్ట్రంలో అర్హులైన వారందరికీ చేయూత పింఛన్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని, ఎన్ని లక్షల మందికైనా పింఛన్లు ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు అవసరమైన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమవుతాయన్నారు. రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయం కోసం, అధికారం కోసం దుర్మార్గమైన కుట్రలు చేస్తున్నారని, నిరుద్యోగ యువత వారి మాయలో పడకుండా పరీక్షలకు ప్రిపేర్ కావాలని సూచించారు. శనివారం సంగారెడ్డిలో స్మార్ట్ రేషనకార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. రేషనకార్డు కేవలం కాగితం కాదని, ప్రజల ఆకలి తీర్చే ఆత్మగౌరవ కార్డు అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడూ ఆకలితో అలమటించకూడదన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని, రెండు పార్టీలు నాణేనికి బొమ్మ, బొరుసు లాంటివని విమర్శించారు. గత పదేళ్లలో వారు ఇచ్చిన దొడ్డుబియ్యం పశువులకు, ఫ్యాక్టరీలకే పనికొచ్చాయని, ఆ బియ్యంతో ఎన్నో స్కాములు చేశారని ఆరోపించారు. కానీ, తమ ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంతో పేదవాళ్లు కడుపు నిండా తింటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు బతుకమ్మ చీరల మీద కూడా కమీషన్లు దొబ్బుకుతిన్నారు తప్ప.. ఆడబిడ్డలకు మంచి చీరలు ఇవ్వలేదని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం వచ్చాక పాలపిట్ట రంగు చీరలు అందించి మహిళల ఆత్మగౌరవాన్ని పెంచామని చెప్పారు. ఈసారి చిలకపచ్చ రంగు చీరలను అక్కాచెల్లెళ్లకు పంపిస్తానన్నారు.

**ఆ గ్రామాల్లోనే మేం ఓట్లడుగుతాం..**

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన గ్రామాల్లోనే తాము ఓట్లు అడుగుతామని సీఎం రేవంతరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కూడా డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించిన గ్రామాల్లోనే ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. 32 నెలల్లో రైతులు పండించిన ధాన్యానికి రూ.90 వేల కోట్ల నిధులను వారి ఖాతాలకు బదిలీ చేశామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రం బాగుపడొద్దని, ఇక్కడ వర్షాలు కురవొద్దని, కరువు రావాలని కోరుతూ చేతబడి చేయిస్తున్నారని సీఎం రేవంతరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని ఆలయాల్లో అఘోర పూజలు, అర్ధరాత్రి పూజలు ఎందుకు చేశారో చెప్పాలన్నారు. వాళ్లు ఎన్నిపూజలు చేసినా దేవుడి ఆశీర్వాదం కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ఉందని చెప్పారు. ప్రజల ఆశీర్వదం కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉండాలని కోరారు.

# గోషామహల్ బరిలో బిజెపి మహిళా నేత!

**బిజెపికి దూరంగా రాజాసింగ్..**

గత కొంతకాలంగా బిజెపి కి దూరంగా ఉంటున్నారు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక సమయంలో తీవ్ర మనస్థాపానికి గురైన రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో హై కమాండ్ ఆ రాజీనామాను ఆమోదించింది. అప్పటినుంచి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతూనే ఉన్నారు రాజా సింగ్. ఒకవైపు పార్టీ సిద్ధాంతాలను పాటిస్తున్న నేతగా తనంతట తాను చెప్పుకుంటూ వస్తున్న రాజా సింగ్.. రాష్ట్ర నాయకత్వం పై మాత్రం విమర్శలు చేస్తూనే ఉన్నారు. అయితే ఇటీవల ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ద్వారా తిరిగి బిజెపిలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ తెలంగాణలో జనసేనకు భవిష్యత్తు ఉంది అంటూ వ్యాఖ్యానించడం ద్వారా బిజెపి ఆగ్రహానికి కారణం అయ్యారు రాజా సింగ్. దీంతో రాజా సింగ్ మళ్లీ బిజెపి లోకి రావడం అనేది జరగని పని అని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే బిజెపి హై కమాండ్ ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం.

**విస్తృత పర్యటనలు..**

ఇటీవల గోషామహల్ లో విస్తృతంగా పర్యటిస్తున్నారు మహిళా నేత మాధవి లత. ఆమె బిజెపిలో చాలా యాక్టివ్ గా పని చేస్తూ వచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఆమె గోషమా హాల్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల అసెంబ్లీ నియోజకవర్గంలో తరచూ పర్యటనలు చేస్తున్నారు. రాజాసింగ్ పై విమర్శలు కూడా చేస్తున్నారు. మంచి వాగ్దాటితో పాటు ప్రజల్లోకి బలంగా వెళ్లగలరు కూడా. అందుకే ఆమె వైపు బిజెపి హై కమాండ్ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## నేడు తెరుచుకోనున్న శబరిమల ఆలయం

ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), కేఎస్ఆర్టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

# భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం



న్యూఢిల్లీ,ఆగస్ట్: ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు.కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు. మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు. క్రెడిట్ వారే తీసుకున్నా ఫర్వాలేదని, కానీ బిల్లు పాసయి మహిళలకు గౌరవం దక్కాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు.

# బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి బంపర్ ఆఫర్!

ఎంపీలు, మరో 11 మంది రాజ్యసభ సభ్యులు, 40 మందికి పైగా ఎమ్మెల్సీలు, వందలాదిమందికి నామినేటెడ్ పదవులు లభించాయి. అయితే ఇప్పుడు పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉండగా.. ఆ నేతలంతా ముఖం చాటేసారు. అందుకే జగన్మోహన్ రెడ్డి ఒక స్ట్రాంగ్ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇటువంటి కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచేవారికి వచ్చే ఎన్నికల్లో ప్రాధాన్యం కల్పించాలని డిసైడ్ అయినట్లు సమాచారం. అందులో భాగంగా యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఎంపీ టికెట్ ఇచ్చేందుకు సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**పార్టీ ఆవిర్భావం నుంచి..**

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తూ వచ్చారు. అప్పట్లో బాబాయ్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తో కలిసి వైసీపీలో చేరారు. కానీ బైరెడ్డి శేఖర్ రెడ్డి వైసీపీ నాయకత్వంతో విభేదించి బయటకు వెళ్ళిపోయారు. కానీ సిద్ధార్థ రెడ్డి మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. 2019లో నందికొట్కూరు నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించారు. దీంతో అధికారంలోకి వచ్చిన జగన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి కీలక పదవి ఇచ్చారు. శాప్ చైర్మన్గా అవకాశం కల్పించారు. మొన్నటి ఎన్నికల్లో టికెట్ ఆశించారు సిద్ధార్థ రెడ్డి. కానీ సర్దుబాటు చేయలేకపోయారు జగన్. కానీ ఈసారి అటువంటి పరిస్థితి లేకుండా ఎంపీ టికెట్ ఇచ్చేందుకు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

**మంచి పట్టు ఉన్న ఫ్యామిలీ..**

కర్నూలు జిల్లా నందికొట్కూరు ప్రాంతంలో బైరెడ్డి కుటుంబానికి మంచి పట్టు ఉంది. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తాత, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి శేషశైనా రెడ్డి తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పని చేశారు. చాలా పదవులు చేపట్టారు. ఆయన తర్వాత రాజశేఖర్ రెడ్డి సైతం అదే పార్టీలో కొనసాగారు. ఇప్పుడు టిడిపిలో ఉన్నారు రాజశేఖర్ రెడ్డి. ఆయన కుమార్తె బైరెడ్డి శబరి నంద్యాల టిడిపి ఎంపీగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో కూటమి స్ట్రాంగ్ గా ఉంది. దానిని ఢీకొట్టే నాయకుడు కనిపించకుండా పోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో దూకుడు ప్రదర్శిస్తున్నారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తున్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కర్నూలు ఎంపీగా కానీ.. నంద్యాల ఎంపీగా కానీ.. టిక్కెట్ ఇచ్చి ప్రోత్సహించేందుకు జగన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి వీ

# ఏపీ కాంగ్రెస్ పగ్గాలు జీవీ హర్ష కుమార్‌కు..!



(మొదటి పేజీ తరువాయి)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కూడా టాక్ నడిచింది. అందుకు తగ్గట్టుగానే జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా వ్యాఖ్యానాలు చేశారు. అయితే ఇప్పుడు మారిన పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ.. ఆ పార్టీ రాష్ట్ర సారధ్య బాధ్యతలు తీసుకుంటారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

**రెండున్నర ఏళ్లుగా షర్మిల..**

ప్రస్తుత ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల ఉన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఆమె అధ్యక్షురాలిగా కొనసాగుతూ వచ్చారు. అయితే ఆమె వల్ల పార్టీకి ఎంత మాత్రం కలిసి రావడం లేదు. కాంగ్రెస్లో పని చేసేందుకు నాయకులు ముందుకు రావడం లేదు. ఓట్లతో పాటు సీట్లు పెరగడం లేదు. పైగా రెండున్నర సంవత్సరాల కాలపరిమితి పూర్తి కావడంతో ఆమెను మార్పు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పైగా సీనియర్లు పెద్ద ఎత్తున ఆమెపై హై కమాండ్ కు ఫిర్యాదు చేసినట్లు కూడా తెలుస్తోంది. అందుకే ఆమె మార్పు అనివార్యం అని సమాచారం. అయితే ఆమె స్థానంలో వెనుకబడిన తరగతులకు చెందిన కిల్లి కృపారానికి అవకాశము ఇస్తారని ప్రచారం నడిచింది. కానీ ఇప్పుడు జీవి హర్షకుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

**సుదీర్ఘ నేపథ్యం..**

జీవీ హర్ష కుమార్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగుతూ వచ్చారు. 1984లో తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేశారు. 2004, 2009లో మాత్రం అమలాపురం ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్ళింది. కానీ హర్ష కుమార్ మాత్రం అదే పార్టీని నమ్ముకుంటూ వస్తున్నారు.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో దళిత వర్గానికి చెందిన జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జీవీ హర్ష కుమార్ కు అభయం ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. త్వరలో హర్ష కుమార్ కు ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు కట్టబెట్టి అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# కృష్ణా–గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు. సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా–గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2



విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్

తెలిపారు. నియోజకర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ఛుఉఖాఅని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం. వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తుంది. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మరో 78వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ జీసీసీలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరంలో ఇప్పటికే 355కు పైగా జీసీసీలు పనిచేస్తున్నాయి. అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉక్కు సంకల్పంతో ఉన్నాం. మహిళలను ఆర్టీసీ అ÷–దదె బస్సులకు యజమానులుగా చేశాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశాం. రెండో విడత కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇవాళే ప్రారంభించుకుంటున్నాం. వృద్ధ తల్లిదండ్రుల కోసం చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం వివరించారు.

## ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ

అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయాలను తెలియజేసే డిజైన్‌లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్–ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మోదీ జెండా ఎగురవేయడం ఇది 13వసారి కావడం విశేషం. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు మనమంతా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి హృదయంలో 'వందేమాతరం' ధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. కొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో దేశం ముందుకు సాగుతోంది. గతంలో ఐదు బలహీన దేశాల జాబితాలో ఉన్న భారత్.. 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారింది' అని మోదీ అన్నారు.

## నల్లగండ్ల డివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు....



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని కేశవ్‌నగర్, గోపనపల్లి, ఎన్టీఆర్ నగర్, నల్లగండ్ల తదితర ప్రాంతాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుంచుకోవాలని, విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, హనుమంత్, బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధం బేఖాతరు.. హోటల్ సీజ్



**రామకృష్ణాపూర్ ఆగస్టు 15 క్రైమ్ మిర్రర్:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో మాంసం విక్రయాలు చేపట్టకూడదని క్యాతనపల్లి మున్సిపల్ అధికారులు ముందస్తుగా నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ నిబంధనలను ఉల్లంఘిస్తూ గద్దెరగడి ప్రాంతంలోని జేపీ ఫుడ్ కోర్ట్‌లో మాంసాహార వంటకాల విక్రయాలు చేపట్టడంతో మున్సిపల్ అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్. సునీల్‌కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ (ఓఎస్) బి. సంతోష్, సానిటేషన్ జవాన్ (ఓఎస్) ఈ. శ్రీనులు హోటల్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చికెన్ బిర్యానీ, చికెన్ నూడుల్స్, చికెన్ రైస్ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో హోటల్‌ను సీజ్ చేసిన అధికారులు అక్కడ ఉన్న చికెన్ బిర్యానీ, చికెన్ నూడుల్స్, చికెన్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటిని డంప్‌యార్డుకు తరలించి పూడ్చిపెట్టారు. మున్సిపల్ ఆదేశాలను ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు.

## డాక్టర్ కేఏ పాల్ చారిటీ సిటీలో ఘనంగా...



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**2008, 2009 టెన్త్ బ్యాచ్ విద్యార్థులతో కలిసి ప్రస్తుత విద్యార్థుల సందడి...**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ కేఏ పాల్ చారిటీ సిటీ క్యాంపస్‌లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేఏ పాల్ చారిటీ సిటీలో ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో పాటు 2008, 2009 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొని వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను చాటే విధంగా నిర్వహించిన కార్యక్రమాలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పాయి. పూర్వ విద్యార్థులు సైతం చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ప్రస్తుత విద్యార్థులతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని చాటే కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ సమైక్యత, దేశభక్తి, క్రమశిక్షణ, విద్యార్థుల బాధ్యత వంటి అంశాలపై సందేశాన్ని అందించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల ఆటపాటలతో సందడి నెలకొంది. పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులతో మమేకమై వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గమ్ చారిటీ సిటీ క్యాంపస్ మేనేజర్ మోహన్ దాస్, ప్రిన్సిపల్ బసవరాజ్, ఉపాధ్యాయులు త్రివేణి, మీనా, సుమిత్ర, అనురాధ, లక్ష్మి, అలాగే 2008, 2009 టెన్త్ బ్యాచ్‌కు చెందిన గీత, సౌజన్య, శిభ, అపర్ణ, వంశీ, జెర్ణయ్య, రవి, శివరెడ్డి, రమేష్, హర్షవర్ధన్ రెడ్డి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు ఒకే వేదికపై కలిసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా విద్యాసంస్థతో తమకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం, ఐక్యత వంటి విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఆవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.....



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓ కె.వి. సుబ్బారావు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఐ. పి. రమేష్, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. దేశ రక్షణతో పాటు ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ఎప్పుడూ ముందుంటామని పోలీస్ సిబ్బంది తెలిపారు.

## సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ల కు మాస్క్ పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా



సంస్థాన్ నారాయణపురం గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ల కోసం సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో 1000 (ఒక వెయ్యి) మాస్క్ లను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉపసర్పంచ్ మల్లారెడ్డి, వార్డు సభ్యులు సూరేపల్లి వెంకటేశ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం అధికంగా ఉంటుంది. గ్రామంలోని అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గ్రామ పంచాయతీ సిబ్బంది శుభ్రపరుస్తూ అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా మాస్కులను, చేతి తొడుగులను ఉపయోగించాలని సేవా సమితి ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు ఉష్కాగుల గిరిబాబు, కల్లెట్ల అరుణ్ సాగర్, ఉప్పల వెంకటేష్ ,శేఖర్ రెడ్డి, కారోబర్ యాదగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 15:** భద్రాచలం పట్టణం లో శ్రీ చైతన్య పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. గోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, డ్యాన్స్‌లు, ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# చండూర్ మున్సిపల్ కార్యాలయమా ఇంకా చీకటి కాలేదా..!?

## చండూర్ మున్సిపల్ కార్యాలయంలో సూర్యాస్తమయం దాటినా దించని జాతీయ జెండా..

### జెండా నియమావళిపై అధికారుల నిండు నిర్లక్ష్యం

**చండూర్ (క్రైమ్ మిర్రర్):** దేశం మొత్తం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో జరుపుకుంటున్న వేళ.. నల్లగొండ జిల్లా చండూర్ మున్సిపల్ కార్యాలయంలో మాత్రం, జాతీయ జెండా విషయంలో అధికారుల నిర్లక్ష్యం చర్చనీయాంశంగా మారింది. ఆగస్టు 15న ఉదయం ఘనంగా ఆవిష్కరించిన జాతీయ జెండా.. సూర్యాస్తమయం దాటిపోయి పూర్తిగా చీకట్లు అలుముకున్నా, మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని జెండా స్తంభంపైనే రెపరెపలాడుతూ కనిపించడం స్థానికుల్లో అసంతృప్తికి కారణమైంది. దేశ గౌరవానికి ప్రతీకగా భావించే జాతీయ జెండాను ఎప్పుడు ఎగురవేయాలి? ఎప్పుడు దించాలి? దానిని ఎలా గౌరవించాలి? అనే అంశాలపై స్పష్టమైన నియమాలు ఉన్నప్పటికీ.. ప్రభుత్వ కార్యాలయంలోనే వాటి అమలుపై నిర్లక్ష్యం కనిపించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర హోంశాఖ జారీ చేసిన జాతీయ జెండా నియమావళి ప్రకారం, ప్రభుత్వ భవనాలపై జాతీయ జెండాను సూర్యోదయం నుంచి, సూర్యాస్తమయం వరకు ఎగురవేయాలి. వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా ఈ విధానం పాటించాల్సి ఉంటుంది. జెండాను ఎగురవేసేటప్పుడు వేగంగా పైకి ఎగురవేయాలని, దించేటప్పుడు నెమ్మదిగా, గౌరవప్రదంగా దించాల్సి ఉంటుందని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. అయితే చండూర్ మున్సిపల్ కార్యాలయంలో మాత్రం, రాత్రి వేళల్లోనూ జాతీయ జెండా అలాగే ఎగురుతూ కనిపించడంతో.. నియమావళిని పర్యవేక్షించాల్సిన అధికారులు ఆ విషయాన్ని, ఎందుకు గుర్తించలేకపోయారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



**జెండా అంటే అలంకరణ కాదు..**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలను త్రివర్ణ రంగులతో అలంకరించడం సాధారణమే. అయితే జాతీయ జెండా కేవలం అలంకరణ వస్తువు కాదని, అది దేశ సార్వభౌమత్వానికి, గౌరవానికి ప్రతీక అనే విషయాన్ని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. జెండా ప్రదర్శనలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రజల్లో తప్పుడు సందేశాన్ని తీసుకెళ్లే అవకాశం ఉంది. ప్రజలకు నియమాలు చెప్పే ప్రభుత్వ యంత్రాంగమే.. వాటిని పాటించకపోతే సాధారణ ప్రజలకు, ఎలాంటి సందేశం వెళ్తుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**చండూర్ మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఎంత ముఖ్యమో.. సాయంత్రం జాతీయ జెండాను గౌరవప్రదంగా దించడం కూడా అంతే ముఖ్యమైన ప్రక్రియ. ఈ బాధ్యతను సంబంధిత అధికారులు ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే రాత్రి వరకు జెండా, దించకపోవడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**

జాతీయ జెండాకు సంబంధించిన నియమావళిపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ జెండాను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యతే అయినప్పటికీ.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆ బాధ్యత మరింత కట్టుదిట్టంగా, అమలుకావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశభక్తి నినాదాలతో జెండాను ఎగురవేసి.. అదే జెండాను సూర్యాస్తమయం తర్వాత చీకట్లో వదిలేయడం ఎంతవరకు సమంజసం? అన్న ప్రశ్న ఇప్పుడు చండూర్‌లో చర్చకు దారితీస్తోంది. నియమం తెలిసినా నిర్లక్ష్యమా?.. లేక పర్యవేక్షణ లోపమా? దీనిపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.



## నాంపల్లి గాంధీజీ లో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** నాంపల్లి మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్, పోలీస్ స్టేషన్, విద్య, వైద్య కేంద్రాలతో పాటు గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గాంధీజీ విద్యాలయం, ప్రభుత్వ కళాశాల వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలలో స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాటాల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు. అనంతరం గాంధీజీ హైస్కూల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో పండుగ వాతావరణం నెలకొంది. జాతీయ స్వాతంత్ర సమరయోధుల వేశాధారణాలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడారు. ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తిని నింపే రోజన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామాల వెంకటేష్, రామేశ్వరి, ఉపాధ్యాయులు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పురస్కారాలు



క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి: వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు పత్తిపాటి సత్తెమ్మ -సైదులు జ్ఞాపకార్థంగా అత్యుత్తమ మార్కులు సంపాదించిన పాఠశాల విద్యార్థినీ మున్నా మల్లీశ్వరి కి మెమెంటో తో పాటుగా 5016 రూపాయలను రెండవ అత్యుత్తమ మార్కు సంపాదించిన ఆదిమల్ల శ్రీజ మెమొంటోలతో పాటుగా 3016 రూపాయలను సర్పంచ్ పిల్లల సందీప్ పత్తిపాటి వినయ్ కుమార్ స్వరాజ్యలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని సూచించారు. 15 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం అబ్బాస్ అలీ, సైదులు, రవికుమార్, గౌస్ ,శ్రీనివాస్ ,జయమ్మ, వినయ్ కుమార్, పుల్లయ్య ,వెంకన్న మరియు పద్మ మేడంలు పాల్గొన్నారు

## ఆత్మకూరు(ఎం) మండలంలో పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కేహెచ్చ్‌అర్ ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక బహుమానం

### అఖిల పక్షం ఆధ్వర్యంలో అందజేత



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు15/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పదవ తరగతిలో మొదటి,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు దీగోజు విష్ణు, యాస సుధాకర్ రెడ్డి లకు కేహెచ్చ్‌అర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో ఆర్థిక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు,యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు,పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. పీఏసీ చైర్మన్ గాంధీ..



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని హైదర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ హబీబ్ భాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ అర్కిపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యంలభించిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదర్ నగర్ స్టాచు వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఎగరవేసిన వేసిన అనంతరం దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులు ఒకప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని 200 సంవత్సరాలు వ్యాపారం చేసుకునే అనం తరం పరాయి వలస పాలనను పార దోలి 1947 ఆగస్టు 15న భార తదేశం స్వయంపాలనను సాధించు కుందని తెలిపారు. నిస్వార్థ పోరాట స్ఫూర్తి, దార్శనిక నాయకత్వం,త్యాగంతో కూడిన ప్రజల భాగస్వామ్యమే దేశానికి స్వాతం త్ర్యాన్ని అందించాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు, కె.పి సీనియర్ నాయకులు మునిరుద్దీన్,శ్రీరామ్నగర్ అధ్యక్షులు చాంద్ పాషా ,సత్యనారాయణబ్రహ్మయ్య,యాదుల్,ఫసియుద్దీన్, పోతుల రాజేందర్,చాట్లరవి, షేక్ హబీబ్ బాయ్ మన్సూర్ అలీ,షరీఫ్ బాయ్,హమీద్భాయ్, మాణిక్యం,షకీల్,సాదీక్ బాయ్,అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాల చౌరస్తాలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...!

### గోనెమోని కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రావిర్యాల గ్రామంలోని చౌరస్తాలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. గత 38సంవత్సరాలుగా గ్రామంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం మరియు అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజుల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసే కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్న గోనెమని కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రావిర్యాల గ్రామంలో మొట్టమొదటిసారి జాతీయ జెండాను గాంధీ చౌరస్తాలో ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం స్వతంత్ర సమర యోధులను స్మరించుకున్నారు. గత 38 ఏళ్లుగా ఎలాంటి విరామం లేకుండా ఈ సేవ చేస్తున్న గోనెమని కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు.



## మిర్యాలగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 15: మిర్యాలగూడ పట్టణం, మండల పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. స్థానిక పోలీస్ సబ్‌డివిజన్‌లో డీఎస్పీ రవి, మునిసిపాలిటీలో చైర్మన్ చిలుకూరు సుధాబాలకృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో పి. శ్రీనివాస్, మండల పరిషత్‌లో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జె. వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో ఎం. శేషగిరిశర్మ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో రాఘవరావు, ఎన్ఎస్పీ డివిజన్‌లో ఈఈ గోపినాథ్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రంగయ్య, వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ దీపా జెండా ఎగురవేశారు. మిర్యాలగూడ, దామరచర్ల ఐసీడీఎస్ కార్యాలయాల్లో ప్రాజెక్టు అధికారులు వేణుగోపాల్, శాంతి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోళ్ల రామ్‌శేఖర్, కార్యదర్శి బి. వెంకటరమణ చౌదరి, సహాయ కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాము, మాజీ అధ్యక్షుడు గార్లపాటి దనమల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్



కార్యాలయంలో వన్‌టౌన్, టూటౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కె. ఇంద్రకుమార్, ఎం.డి. హమీదుద్దీన్ మొయిజ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు జె. అమర్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి రాజేశ్వరరావు జెండా ఎగురవేశారు. సిఎంఆర్ మాల్‌లో ఎమ్మెల్సీ కె. శంకర్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలుచోట్ల జరిగిన వేడుకల్లో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# హైదర్‌గూడలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవం

**పతాకావిష్కరణ చేసిన నారగూడెం మల్లారెడ్డి, మొంద్ర కొమురయ్య**

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదర్‌గూడలో పార్టీలకతీతంగా పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, యువకులు పలు వాడలలో, బస్తీలలో, ప్రధాన కూడళ్లలో మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హైదర్‌గూడ వై జంక్షన్ వద్ద చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సర్దార్ పటేల్ చౌరస్తాలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మొంద్ర కొమురయ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొలన్ సుభాష్ రెడ్డి, మొంద్ర నర్సింహా, బర్ల మల్లారెడ్డి, పుస్తకాల అశోక్, కే. హరినాథ్, సోమారం రవీందర్, కాడెం సుధాకర్, చెట్టిగారి చిన్న, జీ. పెంటారెడ్డి, సోమారం రాజ్ కుమార్, సాబాధ విజయ్ కుమార్, సులిగే వెంకటేష్, కే. సుధాకర్ రెడ్డి, ఎస్. జయానంద్ రెడ్డి, నల్లింగ్ రమేష్, ఆర్. రాజశేఖర్, రావుల జంగయ్య, కాకులారం కృష్ణ, కే. కిరణ్ చారి, మ్యాదం ప్రీతం, పి. బాల్ రెడ్డి, సాబాధ ఆనంద్, టీ. శ్రీశైలం, కే. నర్సింగ్ రావు, సోమారం సురేష్, మ్యాదం రాము, కాడెం నర్సింగ్, బీట్కూరి సతీష్, సులిగే శ్రీనివాస్, మొంద్ర నాగేష్, మల్లేష్ చారి, ఎల్. వెంకటేష్, యం. శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, ముత్యం రెడ్డి, బంటు నర్సింగ్ రావు, యం. బాలసుబ్రమణ్యం, ఎర్ర శేఖర్, శ్రీకాంత్, దశరథ్ మరియు గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ చౌరస్తాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**పతాకావిష్కరణ చేసిన బిజెపి నాయకులు**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ లోని అంబేడ్కర్ చౌరస్తాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఉదయం భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వందేమాతరం, జాతీయ గీతాలను ఆలపించి మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ, గోషామహల్ జిల్లాల ఇన్‌ఛార్జ్ వై. శ్రీధర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు జి. బాబురావు, కోరని సదానందు, బి. బాలకృష్ణ, కిరోసిన్ రాజు, పి. రవీందర్, భాస్కర్ రెడ్డి, అర్జున్, కె. శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవి నగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**పతాకావిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** హైదర్ షాకోట్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్‌లో మాధవి నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మొదటి ర్యాంకులు సాధించిన వారికి బహుమతులు అందజేశారు. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ వేణుగోపాల్ ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం రాముడు యాదవ్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన, అవినీతి రహిత సమాజ నిర్మాణం మనందరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావుల కోళ్ల నాగరాజ్, మల్లారెడ్డి, సిబిఐటి ప్రొఫెసర్లు జి. సురేష్ బాబు, స్వామి దాస్, శ్రీనివాస్, మహేష్ బండారి, శివారెడ్డి, సునీల్, కుమ్మరి యాదయ్య, గోపాలరావు, సంజీవరెడ్డి, నాగేంద్ర చారి, శ్రీనివాసరెడ్డి, నారాయణ రాజు, శ్రీనివాసరాజు, కాలనీవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటేదాన్ డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**పతాకావిష్కరణ చేసిన బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు, విద్యార్థులకు తీపి పదార్థాలు, పండ్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహనుభావుల ప్రాణత్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ భారత్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అందించిన పటిష్టమైన రాజ్యాంగం వల్లే దేశంలో అందరూ గౌరవంగా జీవిస్తున్నారని, రాజ్యాంగంలోని అధికరణ 3 ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థం కోసం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను, దేవుని పేరుతో చేసే రాజకీయాలను పౌరులంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**పతాకావిష్కరణ చేసిన మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



గండిపేట్, (క్రైమ్ మిర్రర్): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్, కాటేదాన్, శ్రీరాంనగర్, లక్ష్మిగూడ, ఆనంద్ నగర్‌లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత మరియు అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అడికే జనార్ధన్, పాండు యాదవ్, బుచ్చిరెడ్డి, తలారి చిన్న, ఎల్వీ రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, ఎండి. మజార్, అంజమ్మ, లక్ష్మీ, రాజేష్, చెన్నమ్మ, గోపాల్ నాయక్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని వాహనాలు నడిపితే సహించే ప్రసక్తే లేదు -సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఆగస్టు 15(క్రైమ్ మిర్రర్ ):** అనుమతి లేని వాహనాల పై రోడ్డు మీద ప్రయాణిస్తే సహించే ప్రసక్తి లేదని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం వలిగొండ మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న 12 ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. అలాగే హెల్మెట్, ఇన్సూరెన్స్ లేని వాహనాల యజమానులకు జరిమానా విధించి ట్రాఫిక్ ప్రమాణాలను అందరూ విధిగా పాటించాలి అని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనల పాటించని వాహనదారులపై, మద్యం సేవించి వాహనాలు నడుతున్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# ఆహార పరిరక్షణ విభాగంలో ఉత్తమ జిల్లా అధికారిగా డా. ఎన్. శివశంకర్ రెడ్డికి ప్రశంసా పురస్కారం

**నల్గొండ, ఆగస్టు 15(క్రైమ్ మిర్రర్)::** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నల్గొండ జిల్లా ఆహార పరిరక్షణ అధికారి డా. ఎన్. శివశంకర్ రెడ్డి ఉత్తమ జిల్లా అధికారి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పురస్కారానికి ఎంపికయ్యారు. ఆహార పరిరక్షణ విభాగంలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఆహార భద్రతా ప్రమాణాల అమలు, తనిఖీలు, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకు ఆయన సేవలను గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఐ.ఏ.ఎస్. చేతుల మీదుగా డా. ఎన్. శివశంకర్ రెడ్డి కి ప్రశంసాపత్రం అందజేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార పరిరక్షణ రంగంలో డా. ఎన్ శివశంకర్ రెడ్డి చేస్తున్న కృషిని జిల్లా పరిపాలన అభినందించింది.

# మార్కండేయ నగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం

**పతాకావిష్కరణ చేసిన అసోసియేషన్ ప్రతినిధులు**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన కూడలి వద్ద మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, నవోదయ యూత్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి జెండాకు ఘనంగా గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. త్యాగధనులు అందించిన స్వాతంత్ర్య విలువలను, దేశ సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. సమాజంలో శాంతి, సమగ్రత, అభివృద్ధి సాధించడంలో స్థానిక ప్రజలు, యూత్ సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు, చిన్నారులకు తీపి పదార్థాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోట జగదీష్, ఏర్వ సత్యనారాయణ, గద్దె కృష్ణ, గద్దె యాదగిరి, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విడం రమేష్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, వర్కల చందు, తిరు నగర్ లక్ష్మణ్, మామిడి శెట్టి శ్రీనివాస్, కోట శ్యాం కుమార్, ధనంజయ, సురేష్, భాస్కర్, భానుచందర్, శివ, లింగం, విజయ్, సంతోష్, కాలనీ నాయకులు, మహిళలు, చిన్నారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఫ్రెండ్స్ కాలనీ, ఇంజీనియం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**పతాకావిష్కరణ చేసిన జితేందర్ మెరుగు**




**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు కార్యక్రమాల్లో జితేందర్ మెరుగు పాల్గొన్నారు. ఫ్రెండ్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, ఇంజీనియం వరల్డ్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే అలకాపూర్ టౌన్‌షిప్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వేడుకల్లో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# వ్యవసాయ పరిశోధనల ప్రాధాన్యతలను సమీక్షిస్తున్నాం: వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం

గండిపేట్, (క్రైమ్ మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ వరకు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల వల్ల దేశం ఆహార ధాన్యాల ఎగుమతి స్థాయికి చేరుకుందని అన్నారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని తెలిపిన ఆయన, ఎల్ నినో వంటి వాతావరణ సవాళ్లు మరియు పంటల సరళి మార్పుల నేపథ్యంలో వ్యవసాయ పరిశోధనల దిశ మారాల్సి ఉందన్నారు. రైతుల్లో పంటల మార్పిడి, వైవిధ్యాన్ని ప్రోత్సహించేలా విశ్వవిద్యాలయ పరిశోధన ప్రాధాన్యతలను సమీక్షిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలపై నూతన పరిశోధనలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ సిహెచ్. వేణుగోపాల్ రెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎస్ అండ్ పిసి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మందమర్రి టౌన్ ఆగస్టు 15 క్రైమ్ మిర్రర్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మందమర్రి ఎస్ అండ్ పిసి కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు .దీనికి ముఖ్య అతిథులుగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే వెంకటేశ్వర్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించి ఎస్ అండ్ పి సి సెక్యూరిటీ సిబ్బందికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన లో అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలకు స్వాతంత్ర్య తీసుకురావాలని ఆలోచనలో ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు పోరాటాలు చేశారు.గాంధీజీ భారత స్వాతంత్ర్య సమరంలో అత్యంత ప్రముఖ నాయకుడు. అతను అహింస సత్యాగ్రహం వంటి సూత్రాలను అనుసరించి బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడాడు.జవహర్లాల్ నెహ్రూ: గాంధీజీతో పాటు స్వాతంత్ర్య పోరాటంలో ప్రధాన పాత్ర పోషించారు. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం యొక్క మొదటి ప్రధానమంత్రి అయ్యారు.సర్దార్ వల్లభాయ్ పటేల్: భారతదేశాన్ని ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారిని “భారతదేశం యొక్క ఇనుప మనిషి” అని పిలుస్తారు. భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్, ఝాన్సీ లక్ష్మీబాయి ,బాలగంగాధర్ తిలక్ ,ఇంకా ఎందరో మహానుభావుల కృషి ఫలితమే ఇవాళ మనం స్వతంత్ర దినోత్సవం చేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ బోయిన ఓదెలు, క్లర్క్ మద్దెల శంకర్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి పట్టణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు, వివిధ కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగ, వ్యాపార మరియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి నినాదాలు చేస్తూ, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జనార్దన్‌రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఇబ్రహీం, కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో చిన్నారులు, యువత, మహిళలు, కార్మికులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో పట్టణంలోని పలు ప్రాంతాలు సందడిగా మారాయి. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## రుద్రా కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

### జెండా ఆవిష్కరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి



గండిపేట్, (క్రైమ్ మిర్రర్): రుద్రా కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఆర్‌జీఐఏ సబ్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రుద్రా కాలనీ అధ్యక్షుడు కే.వై. ప్రణయ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను, ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, శివసాయి, బాలు, ప్రేమ్ కుమార్, నాని, సోహైల్, కిషోర్, కృష్ణ, జూన్, సుధీర్ బాబు, సన్నీ, బ్రహ్మయ్య, జాషువా పాల్, టీంకుల్, ఇజ్రాయిల్, విశాల్, ప్రజమాన్, అనిల్, బంటీ, తరుణ్, బావేష్, రుద్రాక్ష, నిఖిల్, లక్కీ, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారికి ఘన నివాళులు అర్పించిన నర్సాపురం రవీందర్...!

### స్వతంత్ర సమరయోధుల బాటలో తెలంగాణ చారి కూడా అమరవీరుడిగా నిలిచారు: నర్సాపురం రవీందర్

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సాపురం రవీందర్ కొనియాడారు. గొల్లపల్లిలో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నివాళుల కార్యక్రమంలో పాల్గొన్న రవీందర్, పూలమాలలు వేసి శ్రీకాంతాచారి స్మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధులు దేశానికి స్వతంత్రం తెచ్చిపెడితే, తెలంగాణ చారి అమరుడిగా మారి తెలంగాణకు స్వతంత్ర యోధుడుగా నిలిచారని అన్నారు. వారి త్యాగం ఎప్పటికీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన వారి ఆత్మ బలిదానం వృథా కాదని, ఆ ఆశయ సాధన కోసం యువత స్ఫూర్తి పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నివాళుల కార్యక్రమంలో రవీందర్ వెంట ఇతర సంఘాల నాయకులు, స్థానిక యువకులు కూడా పాల్గొని శ్రీకాంతాచారికి నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా రవీందర్ శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సాపురం రవీందర్.



## అమీర్‌పేట హెచ్ఎండీఏ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం

### పతాకావిష్కరణ చేసిన మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): హైదరాబాద్‌లోని అమీర్‌పేట హెచ్ఎండీఏ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే విజన్-2047 లక్ష సాధనకు, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల మధ్యంతర లక్ష్యానికి ప్రణాళికాబద్ధమైన పట్టణాభివృద్ధి ద్వారా హెచ్ఎండీఏ కీలకంగా సహకరించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విశిష్ట సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్లు శ్రీవత్స కోట, ఆర్. ఉపేందర్ రెడ్డి, అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రోహిత్ గోపిడి, సీజీఎం, ప్లానింగ్ డైరెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో స్వాతంత్ర్య దినోత్సవం

### పతాకావిష్కరణ చేసిన శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి




గండిపేట్, (క్రైమ్ మిర్రర్): శ్రీరామనగరంలోని ‘స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ’ (సమతా మూర్తి కేంద్రం) ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి దివ్య మంగళాశాసనాలతో, అహోబిల రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి స్వయంగా జాతీయ జెండాను ఆవిష్కరించి భక్తులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో నేత్ర, జీవా గురుకులం విద్యార్థులు నిర్వహించిన పరేడ్ విశేషంగా ఆకట్టుకుంది. నేత్ర విద్యార్థుల క్రమశిక్షణను, పట్టుదలను స్వామీజీ ప్రత్యేకంగా ప్రశంసించారు. సమతా మూర్తి శ్రీ రామానుజాచార్యుల వారి సమానత్వ ఆశయాలను స్వాతంత్ర్య స్ఫూర్తితో ముడిపెడుతూ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గురువులు ఉ.వే. శ్రీమాన్ రంగరామానుజా చార్యులు, జిమ్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ధోలే, జీవా జాయింట్ సెక్రటరీ శ్రీమాన్ కృష్ణ స్వామి, ప్రధాన అర్చకులు శ్రీమాన్ రఘు దత్తు స్వామి, ఆశ్రమ విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ అకాడమీలో స్వాతంత్ర్య దినోత్సవం

### పతాకావిష్కరణ చేసిన ఐపీఎస్ అధికారిణి డాక్టర్ చేతన



గండిపేట్, (క్రైమ్ మిర్రర్): ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ సుదర్శన పరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చేతన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పరేడ్ కమాండర్ అబ్దుల్ నహీర్ తో కలిసి శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ డీఎస్పీలు, ట్రైనీ ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సివిల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ల కంటింజెంట్లను పరిశీలించి కవాతును వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చేతన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో చట్టం పట్ల గౌరవం, బాధితుల పట్ల మానవీయ విలువలు కలిగి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, కవిత, ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీ ఆదూరి శ్రీనివాసరావు, ఫ్యాకల్టీ సభ్యులు, సిబ్బంది, ప్రాచీన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజీఐటీ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

### పతాకావిష్కరణ చేసిన ప్రిన్సిపాల్ చంద్ర మోహన్ రెడ్డి



గండిపేట్, (క్రైమ్ మిర్రర్): గండిపేటలోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్ర మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. దేశ సమగ్రత యొక్క గొప్పతనాన్ని, ఆవశ్యకతను తెలియజేస్తూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులకు నివాళులు అర్పించారు. దేశం సాధించిన ప్రగతిని, భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యాలను ఆయన వివరించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. సుధాకర్ రెడ్డి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 16-8-2026


# కుత్బుల్లాపూర్ టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ హాజరై జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు, జర్నలిస్ట్ లకు తమ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, దేశభక్తి, ఐక్యత మరియు జాతీయ సమగ్రత వంటి విలువలను నిలబెట్టడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఐక్యత, దేశభక్తి సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు నాగరాజుగౌడ్, మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక రకాల ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తూ జర్నలిస్టులు పక్షాన నిలబడిన ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, బాలరాజు, సంజీవరెడ్డి, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చిన్నబాబు, పి.శంకర్, జోగు వెంకటేష్, కోటేశ్వరరావు, సామల వెంకటేష్, సౌభాగ్య వతి,సురేష్,బబ్ బాయ్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.







## మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 15(క్రైమ్ మిర్రర్):** వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలతో పాటు వివిధ యువజన సంఘాలు కుల సంఘాల ఆధ్వర్యంలో 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో దశరథ ,మండల పరిషత్ కార్యాలయంలో జలంధర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ జర్నలిస్ట్ మరియు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభ వెంకట్ పాపిరెడ్డి, సింగిల్ కార్యాలయంలో గరిసే రవి, గౌడ సంఘం ఆధ్వర్యంలో కొండూరు అంజయ్య తదితరులు ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలితంగా ఈరోజు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నామని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని సహదేవ గౌడ్,పాశం సత్తిరెడ్డి, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, తుమ్మల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

### రెండు కుక్కర్లను విరాళంగా అందించిన బండారి శంకర్



గండిపేట్, (క్రైమ్ మిర్రర్): శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కలిగిన ఈ రోజుంటే ప్రత్యేక స్థానం ఉందని, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహనీయుల పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని కొనియాడారు. ఈ సందర్భంగా సేవా భావంతో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల వంట అవసరాల కోసం రెండు కుక్కర్లను ఆయన విరాళంగా అందజేశారు. ఆ తర్వాత అంగన్వాడీ టీచర్ ఎం. జ్యోతి చిన్నారులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. సహాయం అందించిన బండారి శంకర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయకురాలు సంగీత, కాలనీ అసోసియేషన్ నాయకులు పి. వెంకటేష్, రఘు కుమార్, పి. శ్రీనివాస్, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### స్వరాజ్యమే లక్ష్యంగా అహింస పద్ధతిలో నాడు అనుసరించిన విధానాలు, చేసిన పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం

### శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి



**కూకట్ పల్లి, ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్) :** చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్తేజ పూర్వకమైన దేశ భక్తి గేయాలతో అందరిని అలరించాయి. ఈ సందర్భంగా శ్రీరంగం ఇందుమతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో నమ్మకంతో వారి భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని అన్నారు. వారి నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. బాధ్యతా యుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు కలలుగన్నస్వేచ్ఛాయుత, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు, రాంచంద్రా రెడ్డి, శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ బస్తి దావకాన సమీపంలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్



**కూకట్ పల్లి, ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, 248వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్, పాపిరెడ్డినగర్ బస్తీ దావఖానా సమీపంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కంటెస్టింగ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమం బీజేపీ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ నాయకత్వంలో, జిల్లా నాయకులు, డివిజన్ నాయకుల సూచనల మేరకు ఘనంగా నిర్వహించబడింది. అనంతరం పటేల్‌గుంట బీజేపీ కార్యాలయంలో బీజేవైఎం డివిజన్ కమిటీకి నూతన బాధ్యతలు, పదవులను అందజేశారు. బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు.



**నూతన బీజేవైఎం డివిజన్ కమిటీ**

ఉపాధ్యక్షులుగా సోడా అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా పి. రాహుల్ రాజ్, కరణ్, కోశాధికారిగా ఆనంద్, టి. శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ జి. సంతోష్ కుమార్, కార్యదర్శి సునీల్ కుమార్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు అనూప్ కుమార్, ఆకాష్ గౌడ్, కమిటీ సభ్యులు రోషన్ కుమార్, సాయి కుమార్ లను ప్రకటించారు. నూతనంగా బీజేవైఎం బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. యువతను ఏకం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మణికొండలో స్వాతంత్ర్య దినోత్సవం

### పతాకావిష్కరణ చేసిన రామకృష్ణ రెడ్డి



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** మణికొండ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, ప్రభుత్వ పాఠశాలల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ వేడుకల్లో మణికొండ మాజీ కౌన్సిలర్ కే. రామకృష్ణ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మణికొండ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాలనీవాసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీ రాములు, శ్రవణ్ కుమార్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శివగంగ పాల్గొన్నారు.




## ఉప్పర్‌పల్లిలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవం

### పతాకావిష్కరణ చేసిన బొక్క బాల్ రెడ్డి

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం, హైదర్‌గూడ డివిజన్ పరిధిలోని ఉప్పర్‌పల్లి బిజెపి కార్యాలయం, వివిధ బస్తీలలో బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన మువ్వన్నెల జెండా 140 కోట్ల భారతీయుల ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 2047 నాటికి దేశాన్ని అగ్రగామిగా నిలిపే 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సులేగా విట్టల్, కీర్తి శీను, పుస్తకాల నర్సింగ్, గోనె శ్రీకాంత్ రెడ్డి, ఉప్పులపాటి పవన్, పలుగుచెరువు నరేందర్, వనపర్తి భూపాల్, నర్సింగరావు, మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి, బుర్రాల ప్రవీణ్, కేశంపల్లి పెంటారెడ్డి, బొక్క పురుషోత్తం రెడ్డి, మేకల శ్రీధర్ రెడ్డి, రాజా మహేష్, పెద్ద బొక్క బొక్క బాల్ రెడ్డి, రాజా రమేష్, లింగాల రాజేష్, మధ్యపగ తరుణ్, ఎర్రోళ్ల మనోజ్, లింగాల రాకేష్, సద్దుల మనోజ్, సన్న మనోజ్, రమేష్, సామ రాకేష్ రెడ్డి, బుర్రి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎస్ఐ వెంకటేష్ గౌడ్



**వనపర్తి ఆగస్టు15 క్రైమ్ మిర్రర్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వనపర్తి జిల్లా పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఐ ప్రశంసా పత్రం అందుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా అందుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఎస్ఐ వెంకటేష్ గౌడ్ కు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్తానిక అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎస్ఐ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. అవార్డు రావడంతో తనపై మరింత ఉద్యోగ బాధ్యత పెరిగిందన్నారు.ఇకపై కూడా అంకితభావంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు.ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు

## గంజాయి రహిత సమాజమే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం: ఎస్ఐ జె. శ్రీధర్



**రామకృష్ణాపూర్ ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్) :** ఎంతో మంది మహనీయుల ప్రాణత్యాగాల పునాదులపై లభించిన స్వాతంత్ర్య ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని, ఈ స్వాతంత్ర్య సమాజం వారు మనకు అందించిన గొప్ప వరమని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జె. శ్రీధర్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లవుతున్నా, సమాజాన్ని ఏదో ఒక మహమ్మారి వేధిస్తూనే ఉందన్నారు. ప్రస్తుతం గంజాయి, మత్తు పదార్థాల మహమ్మారి పట్టిపీడిస్తూ యువత జీవితాలను నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో పోలీస్ వ్యవస్థది కీలక పాత్ర అని, చెడుపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే సమాజం బాగుపడుతుందని స్పష్టం చేశారు.మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని,ఎస్సై కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనేని ప్రసన్న జయంతి సందర్భంగా వైద్య శిబిరం

**ఉచిత క్యాన్సర్ పరీక్షలతో ప్రాణరక్షణ**

**బసవతారకం వైద్య బృందంతో 192 మందికి స్క్రీనింగ్**

**వ్యాధిపై అవగాహన పెంచుకోవాలన్న మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ దాసరి రాహుల్ ప్రదీప్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్) :** క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని సీనియర్ జర్నలిస్ట్, మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ దాసరి రాహుల్ ప్రదీప్ అన్నారు. తన తల్లి మైనేని ప్రసన్న జయంతిని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో శనివారం కూకట్‌పల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. క్యాన్సర్ కారణంగా తన కుటుంబానికి జరిగిన నష్టం మరే కుటుంబానికి జరగకూడదన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భాగ్యనగర్ కాలనీలోని మత్రి గోల్డ్ అండ్ డైమండ్స్ వెనుక ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ వైద్య పరీక్షలు కొనసాగాయి. బసవతారకం ఆస్పత్రికి వైద్యులు కళ్యాణ్ చక్రవర్తి, కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు శ్రావణ్ కుమారి, సౌమ్య, అబ్దుల్, అదీబా అలీతో పాటు టెక్నీషియన్లు కలుపుకుని మొత్తం 16 మంది సభ్యులతో కూడిన వైద్య బృందం రోగులకు పరీక్షలు చేశారు.





**విస్తృతంగా స్క్రీనింగ్, పరీక్షలు**

ఈ శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 192 మంది పాల్గొనగా.. వారిలో 87 మంది పురుషులు, 105 మంది మహిళలు ఉన్నారు. వ్యాధి నిర్ధారణలో భాగంగా 61 మందికి ప్యాప్‌స్మియర్, 13 మందికి ఎక్స్‌-రే, 61 మందికి అల్ట్రాసౌండ్, 40 మందికి మామోగ్రఫీ, ఐదుగురికి సోనోగ్రఫీ పరీక్షలు నిర్వహించామన్నారు. మెరుగైన వైద్యం అవసరమని గుర్తించిన ఏడుగురిని తదుపరి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి రిఫర్ చేశామని తెలిపారు.

**వెయ్యి మందికి అన్నసమారాధన**

వైద్య శిబిరానికి సమాంతరంగా మధ్యాహ్నం ఒంటిగంటకు అదే ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన బసవతారకం వైద్య బృందానికి, అహర్నిశలు శ్రమించిన తన టీం సభ్యులకు రాహుల్ ప్రదీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో స్థానికులు, టీం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శని వారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయుల పోరాటాల త్యాగ ఫలితమే మన దేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్రం వచ్చిన అనంతరం మన తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య స్థానిక ఉపసర్పంచ్ పానుగంటి నిర్మల వెంకటయ్య గౌడ్, సుంకిశాల సర్పంచ్ కలకొండ దుర్గయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, టీ పి గౌరవరం ఉపసర్పంచ్ బేగరీ గిరి, మాజీ ఎంపీపీ పంతు నాయక్, సీనియర్ నాయకులు ఎస్.కె చాంద్ పాషా, బత్తుల వంశీ, గిరి వెంకటయ్య, చాంద్ పాషా, వడ్లకొండ రమేష్, బిరుదోజు సుదర్శన్ చారి, గాదేపాక నాగరాజు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**50 యూనిట్ ల సేకరణ**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్):** లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జీడిమెట్ల లోని షటిలైట్ టౌన్ షిప్ లో చేపట్టిన రక్తదాన శిబిరం లో 50 మంది పాల్గొని రక్తదానం చేశారు. తలసేమియా బాధితుల కోసం ప్రతి ఏడాది రక్తదాన శిబిరం చేపడుతున్నామని లయన్స్ క్లబ్ 320 బి గవర్నర్ లయన్ శైలజ నాయర్ తెలిపారు. యువత సమాజ సేవలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 320 బి జిల్లా ప్రతినిధులు లయన్ అవంతి రెడ్డి, టీ రాజేంద్ర ప్రసాద్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రవి కుమార్, ఫ్రాన్సిస్, బిర్రు ఆంజనేయులు, మహంకాళి, పాలడుగు కృష్ణ, దేవత రాంకుమార్ సిద్ధం రెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.

## గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గౌతమ్ జన్మదిన వేడుకలు..



మియాపూర్ క్రైమ్ మిర్రర్ : మియాపూర్ డివిజన్ కి చెందిన బిజెపి యువ నాయకులు గౌతమ్ జన్మదిన వేడుకలను రంగా రెడ్డి జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం రోజు మక్తా మహబూబ్ పేట్ లోని ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గౌతమ్ ను శాలువా తో సత్కరించి బర్త్ డే కేక్ కట్ చేయించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మన్యం యాదవ్, వినోద్, ప్రకాశ్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్. ప్యాలెస్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవం

**పతాకావిష్కరణ చేసిన పసుపుల సందీప్ ముదిరాజ్**

గండిపేట్, (క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పి.ఆర్. ప్యాలెస్ వద్ద పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆ మహానీయులని స్మరించుకుంటూ విద్యార్థులకు, రాబోయే తరానికి దేశభక్తి స్ఫూర్తిని కలిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యాదగిరి, కీర్తి శీను, మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి, దర్శన్ పసుపుల, సుధాకర్ రెడ్డి, పేపర్ రవి, నర్సింగరావు, రామ్ రెడ్డి, రమణ, రవీందర్ రెడ్డి, ఆర్. సాయి, ప్రశాంత్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జయ ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ యాదవ్, చంద్ర గౌడ్, శశిధర్, షేక్ బాషా, మై చరణ్ గౌడ్, మోహన్, వినోద్, సంజయ్ పాల్గొన్నారు.



## అంకితభావానికి అరుదైన గౌరవం.. సారంగాపూర్ ఎంపీఓ సలీంకు ఉత్తమ అధికారి పురస్కారం!

**మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఘన సన్మానం**

**విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన మహమ్మద్ సలీం**



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** స్వాతంత్ర్య వేడుకల్లో ప్రశంసల జల్లు విధి నిర్వహణే దేవాలయంగా భావించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించిన సారంగాపూర్ ఎంపీఓ మహమ్మద్ సలీం అరుదైన ఘనత సాధించారు. ఉత్తమ సేతలతో తనదైన ముద్ర వేసిన ఆయన, రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల చేతుల మీదుగా 'ఉత్తమ అధికారి' అవార్డును అందుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ తదితర ప్రముఖులు సలీంను ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రం అందజేశారు. సారంగాపూర్ ఎంపీఓగా బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, కొంతకాలం ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టి అంకితభావంతో పనిచేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయికి చేర్చడంలో, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారులు మరియు స్థానిక ప్రజల మన్ననలను చూరగొన్న ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న మహమ్మద్ సలీంకు మండల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొంది, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి: జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం**

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేయాలని, వచ్చే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నాటికి రాజేంద్రనగర్ జోన్ పేరును గ్రేటర్‌లోనే ముందంజలో ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చాలన్నారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని దేవుడు మనకు ఇచ్చారని, క్షేత్రస్థాయిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు పాపయ్య, అరుణ కుమారి, షఫీ ఉల్లా, ఎస్ఈ నరేందర్ గౌడ్, ఈఈ వెంకట శేషయ్య, రాజేంద్రనగర్ జోన్ సిటీ ప్లానర్ సాంబయ్య, రాజేంద్రనగర్ సర్కిల్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సౌమ్య రెడ్డితో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ఐక్యతతో అభివృద్ధి పథంలో కొనసాగుదాం : పసునూరి బిక్షపతి చారి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం, మరియు కాలనీ అసోసియేషన్ కార్యాలయాల వద్ద 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి స్ఫూర్తితో మనమందరం ముందుకు సాగాలని తెలుపుతూ, 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్ లో మువ్వన్నెల జెండా రెపరెపలు

**స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో శనివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకిని బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటు జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్థానిక ఆర్.ఆర్.విద్యాభవన్ పాఠశాల విద్యార్థుల తో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, బస్తి నేతలు అనంత రాములు, ధర్మారావు, హనుమంత్ రెడ్డి, జిబి కన్నారావు, మోహన్ రెడ్డి, సాంబశివుడు, డి రామ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డ, ఏ ప్రభాకర్, పి శంకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వనం ఆంజనేయులు, చంద్రయ్య , ముత్యం వెంకట్ రెడ్డి, తాటి కిరణ్, బాల్ రెడ్డి, పాండు గౌడ్, రాము గౌడ్, వెంకట్ రెడ్డి, అరుణ, లక్ష్మి, లత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, మరింత ఉజ్వలమైన భవిష్యత్తు వైపు ముందుకు సాగుదాం

**ఎంతో మంది మహనీయుల త్యాగల ఫలితమే స్వాతంత్ర్య వేడుకలు**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని ఖైత్లాపూర్, బాలాజీనగర్, కేపిహెచ్బి, పర్వత్ నగర్ డివిజన్, అల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడా, బేగంపేట్ లలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డివిజన్ ల అధ్యక్షులు కలికోట శంకర్, రాజేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ రాజ్ పుత్, సుంకన్న, గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాముగౌడ్, రాకేష్, అశోక్, సుకన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పీసీసీ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతికి ప్రభుత్వం చేపడుతున్నసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్పష్టమైన లక్ష్యాలతో, దీర్ఘకాలిక ప్రణాళికతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బేగంపేట్ రమేష్, శ్రీశైలం, కేశవ్, శంకర్ గౌడ్, ప్రశాంత్, రఫీక్, సతీష్, నరసింహ యాదవ్, భారతమ్మ, జలంధర్, శ్యామ్, అంజిరామ్, వర్మ, సురేందర్ రెడ్డి, ప్రమోద్, ప్రసాద్ గౌడ్, బండి జనార్ధన్, శేషారావు, టోచర్, జాన్ దేవదానం, పర్వేజ్, భరత్ వంశీ, నర్సింగరావు, జైపాల్, యమున రాధ, మోహిత్, వెంకటేష్ గౌడ్, గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నరసింహా యాదవ్, బాలయ్య, కేతవత్ చంద్రు, జానకి రామ్, స్వరూప గౌడ్, బండి సుధ, జహంగీర్, అంజిరెడ్డి, పవన్, జిబిన్, శ్రీకాంత్, భార్గవ్, బచ్చు మల్లి, నితీష్ గౌడ్, ప్రణతి, సరోజ, సుజాత, కనకయ్య ముదిరాజ్, ఆదిరెడ్డి, సురేంద్ర, చంద్ర మౌళి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 16-8-2026


శంకర్ పల్లి యువశౌర్య సేన ఆధ్వర్యంలో


# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** శంకర్‌పల్లిలో యువశౌర్య సేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువశౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్ లంటూ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని యువశౌర్య సేన ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల పరుగు పోటీ నిర్వహించారు. ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న యువత తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీలో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు ధ్రువపత్రాలను అందజేసి అభినందించారు. అలాగే గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించిన వారిని సైతం ధ్రువపత్రాలతో సత్కరించారు. భారీ జాతీయ జెండాతో నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా యువశౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్ లంటూ యాదవ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు సమాజ సేవలో వారిని భాగస్వాములను చేయడమే యువశౌర్య సేన ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువశౌర్య సేన ఉపాధ్యక్షులు పి. గంగాధర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. క్రీడలు యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువశౌర్య సేన సంయుక్త కార్యదర్శి ఉష, క్రీడల అధ్యక్షులు గౌస్ పాషా, కార్యవర్గ సభ్యులు వర్షిణి, డి. లక్ష్మణ్ యాదవ్, పవిత్ర, జీవన్, లెరిస్సా, ప్రభావతి, వికాస్ చారి, విశాల్ చారి, దస్తప్ప, యజాస్ పాషా, మహేశ్వరి, సత్యనారాయణ, సృజన్, వరుణ్, హర్ష, క్లేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ఊపిరిగా... నీతి, నిజాయితీలకు నిలువుటద్దం జె. స్వర్ణలత లేనినా

**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిణిగా అవార్డు స్వీకరణ**



క్రైమ్ మిర్రర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సమాజ సేవే పరమావధిగా, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిరంతరం శ్రమిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినాకు మరొక అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమె కనబరిచిన అసమాన సేవలకు గాను రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా "జిల్లా ఉత్తమ ఉద్యోగిని" అవార్డును అందుకున్నారు. క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విజయాల పరంపర స్వర్ణలత లేనినా సేవా ప్రస్థానం ఈనాటిది కాదు. క్షేత్రస్థాయి ఉద్యోగిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి, నేడు జిల్లా స్థాయి అధికారిణిగా ఎదిగినంత వరకు ఆమె పనిచేసిన ప్రతి జిల్లాలోనూ తనదైన ముద్ర వేశారు. సాధారణ ఉద్యోగి నుండి ఉన్నతాధికారి వరకు ఆమె పనిచేసిన అన్ని ప్రాంతాలలోనూ "ఉత్తమ ఉద్యోగిని"గా పురస్కారాలు అందుకోవడం ఆమె నిబద్ధతకు, దక్షతకు తార్కాణం. ఒకే అధికారిణి ఇన్ని జిల్లాల్లో వరుసగా ఉత్తమ అవార్డులు సాధించడం ప్రభుత్వ శాఖల్లో ఒక అరుదైన ఘనతగా నిలిచింది. గిరిజన ప్రాంతాల్లో 'వేయి రోజుల సంరక్షణ' ఒక అద్భుత విజయం: మారుమూల, ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాతృ-శిశు మరణాల నివారణే ధ్యేయంగా ఆమె చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను ఇచ్చాయి. ముఖ్యంగా గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు (తల్లి-బిడ్డల 1000 రోజుల సంరక్షణ) అత్యంత పటిష్టంగా నిర్వహించారు. ఏజెన్సీ లోతట్టు ప్రాంతాల్లోని గిరిజన గర్భవతులు, బాలింతలు, పసిపిల్లలకు పోషకాహారం అందించడంలో మరియు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడంలో ఆమె అహర్నిశలు శ్రమించారు. సొంత కుటుంబాన్ని మరచి... ప్రజలనే కుటుంబంగా భావించి: నీతి, నిజాయితీ, సమయపాలన మరియు ప్రజాసేవలో రాజీపడని నైతికతకు ఆమె చిరునామాగా నిలిచారు. వ్యక్తిగత స్వార్థాన్ని, సొంత కుటుంబ సమయాన్ని పక్కనబెట్టి, జిల్లా ప్రజల సంక్షేమాన్నే తన సొంత కుటుంబ బాధ్యతగా భావించి విధులు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చిట్టచివరి లబ్ధిదారునికి కూడా సమర్థవంతంగా అందేలా ఆమె క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అభినందనల వెల్లువ : మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం పట్ల జిల్లా కలెక్టర్, మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గిరిజన సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. స్వర్ణలత లేనినా గారి నాయకత్వంలో పనిచేయడం తమకెంతో గర్వకారణమని, ఆమె సేవలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలను తెచ్చిపెట్టాలని సహోద్యోగులు మరియు అభిమానులు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బందిని అంగనవాడి టీచర్ నుండి జిల్లా కార్యాలయ సిబ్బంది వరకు అందించిన సహాయ సహకారాలు నాకు ఈ గౌరవ మర్యాదలు తెచ్చిపెట్టాయని, మునుమందు కూడా ఇదే ఉత్సాహంతోటి పనిచేసే గిరిజన ప్రజలకు మరింత చేరువై పోషకారలోపరహిత జిల్లాగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ యార్డు వద్ద మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మాజీ కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి, బొబ్బల శివశంకర్ రెడ్డి, జిట్ట బొందయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కన్నబోయిన శ్రీశైలం, కౌన్సిలర్లు నిమ్మనగోటి శ్రీనివాస్, ఎస్.కె. షబానాఅజీముద్దీన్ .బీఆర్ఎస్ నాయకులు ఆవుల ఆనంద్, జిట్టా శేఖర్,ఆగు అశోక్ యాదవ్, రుద్రవరం యాదయ్య, నాలావత్ కృష్ణ, ఎస్.కె. అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం టీజేఏ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఐజీూ) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిజేఏ అధ్యక్షులు జి. నాగస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైక్యత ప్రజాస్వామ్య విలువలు స్వేచ్ఛా స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ స్టేట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ భుక్యా ఉపేందర్ జిల్లా అధ్యక్షులు జి . నాగస్వామి జిల్లా కార్యదర్శి మత్తి రామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ ఖాసీం జిల్లా నాయకులు మహమ్మద్ రషీద్ వాసం రాజేంద్ర ప్రసాద్ మద్దెల చిన్ని రవికిరణ్ మహమ్మద్ పహాద్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహకం.

**10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన 5 మందికి నగదు, షీల్డ్ లు అందచేసిన సిలివేరు యాదగిరి..**





**క్రైమ్ మిర్రర్, చౌటుప్పల్ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడు ముందుంటానని జయదేవ్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు సిలివేరు యాదగిరి తెలిపారు. శనివారం సర్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన 5 మంది విద్యార్థినీలకు నగదును అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన దీపికకు రూ. 5వేలు, రెండవ స్థానంలో నిలిచిన నిహారిక, తేజశ్రీలకు చెరో రూ. 3వేలు, నాల్గవ, ఐదు స్థానాల్లో నిలిచిన హర్షిత, సింధులకు రూ. 2వేల నగదును అందజేయడంతో పాటు, షీల్డులను బహుకరించారు. అత్యధిక మార్కులు సాధించిన వారికి ప్రతి ఏటా ప్రోత్సాహక బహుమతులను అందజేస్తానని ఆయన పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు అండగా నిలుస్తున్న యాదగిరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ శ్రీనివాస్ తో పాటు, ఉపాధ్యాయుల బృందం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టెల భిక్షపతి, వార్డు సభ్యులు బోయ చందు, ఈసం శేఖర్, ఈసం గీత, ఎల్లంకి శైలజ, గడ్డమీది రమాదేవి, రాంపల్లి సరిత, బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్, దేవాలయ కమిటీ మాజీ ఛైర్మన్లు వెన్మల జగన్ రెడ్డి, వర్ధం నాగర్జున యాదవ్, బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల జంగయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు పగిళ్ల రవీందర్, నాయకులు కట్టెల మల్లేష్, కట్టెల సత్యం, శ్రీరామోజు శ్రీనివాస్, పగిళ్ల సురేష్, సుర్వి భాస్కర్ తదితరులు పాల్గోన్నారు. ।



## వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సేవా కార్యక్రమం

**కూకట్‌పల్లి, ఆగష్టు 15 (క్రైమ్ మిర్రర్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశాల్ మిత్ర మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మాతా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. వృద్ధులతో కొంత సమయం గడిపిన నిర్వాహకులు, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి, వారిలో ఆనందాన్ని పంచుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల జశ్వంత్ రావు (దేశాల్ అన్న), కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, గోవింద్ గౌడ్, జ్యోతి, టి. కృష్ణవేణి, దీపక్, యశ్వంత్ గౌడ్తో పాటు దేశాల్ మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవతా విలువలను పెంపొందించవచ్చని పేర్కొన్నారు.

## ఫతేనగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేశ ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్**



**కూకట్ పల్లి, ఆగష్టు 15 (క్రైమ్ మిర్రర్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫతేనగర్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంచి మహేందర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యతను కాపాడుతూ, అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతతో కాంచి మహేందర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం కాంచి మహేందర్ ఆధ్వర్యంలో యువతతో కలిసి ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫతేనగర్ ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో బైక్‌లపై యువత కదం తొక్కుతూ "భారత్ మాతా కీ జై", "వందే మాతరం", "జై హింద్" అంటూ నినాదాలు చేయడంతో ఫతేనగర్ వీధులు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటుతూ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

## ఈ రోజే దేశ ప్రజలందరికీ పండుగ రోజు...!

**పి,ఎ,సి,ఎస్, చైర్మన్ తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి...!**




**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు :-** మనకు స్వాతంత్రంవచ్చిన ఈ రోజే అసలైన పండగ రోజు అని కొందుర్గు మండల పి,ఎసి,ఎస్, చైర్మన్ తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి అన్నారు పిఎసిఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ని ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశ ప్రజలందరూ కలిసి ఏకతాటిపై జరుపుకునే పండుగనే స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారు. ఆనాడు ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా నేడు దేశ ప్రజలందరూ స్వేచ్ఛ గా జీవిస్తున్నారని అఖండ భారతదేశం ప్రపంచ దేశాలతో అభివృద్ధిలో పోటీ పడుతుందని తెలిపారు కావున ప్రతి ఒక్కరం స్వాతంత్ర్య దినోత్సవం రోజున స్వాతంత్ర సమరయోధుల ను స్మరించుకోవాలని నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గొబ్రియ నాయక్, పాలకమండలి సభ్యులు, సీఈఓ నవీన్ కుమార్ అధికారులు నాయకులు డైరెక్టర్లు ఎజాస్ నర్సింలు, మానయ్య, తీగలపల్లి రాములు, రత్నమ్మ, నంద కుమారి, వీరన్న, జగన్మోహన్ రెడ్డి, వెంకటేష్ నారాయణ చారి, మల్లేష్ మరియు నాయకులు రాములు గౌడ్, మల్లేష్ గౌడ్, గోపాల్, అంజిరెడ్డి, శివ మహేందర్ యాదయ్య,ప్రవీణ్, బొట్టు శ్రీను,తదితరులు పాల్గొన్నారు

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 ఆదివారం 16-8-2026

# మంచిర్యాలలో డిజిటల్ రేషన్ మార్పు క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డుల పంపిణీ షురూ

### ప్రజాపాలనలో పారదర్శకతకు పెద్దపీట

### అవకతవకలకు తావులేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు వెల్లడి నస్పూర్





**మంచిర్యాల ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా, అవకతవకలకు తావులేకుండా అందించడమే లక్ష్యంగా క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన 'ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డుల' పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు తెలిపారు. శనివారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల, బెల్లంపల్లి శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి ఆయన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హర్కర వేణుగోపాల్ రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు వేగంగా అడుగులు వేస్తోందన్నారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రారంభించిన ఈ సాంకేతిక సంస్కరణ జిల్లాలోని ప్రతి పేదవానికి భరోసానిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తెస్తున్నామని, ఆరు గ్యారంటీల పారదర్శక అమల్లో ఇవి కీలకంగా మారనున్నాయని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. విద్యా రంగంలో మంచిర్యాల జిల్లా నమోదులో మొదటి స్థానం, ర్యాంకింగ్‌లో రెండో స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. తొలివిడతగా 100 మందికి కార్డులు అందజేశామని, జిల్లాలో కొత్తగా 40,456 రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రతినెలా ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం అందించడంతో పాటు, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు ?500 బోనస్ ఇస్తున్నామని వివరించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. దేశంలోనే ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, వృద్ధాప్య పెన్షన్ మినహా ఇతర కేటగిరీల పెన్షన్ దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఎల్-నినో ప్రభావం ఉన్నప్పటికీ రైతులకు, మహిళలకు ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అర్హులందరికీ పథకాలు అందేలా స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, డీసీపీ ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్ మనోజ్, మేయర్ ధర్ని మధుకర్, పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటిన విద్యుత్ సిబ్బంది



**మందమరి టౌన్ ఆగస్టు 15 క్రైమ్ మిర్రర్:** మందమర్రి మండలం అందుగుల పేట గ్రామం 33/11 కెవి సబ్ స్టేషన్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఏఈ బి శ్రీనివాస్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి అనంతరం సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ సిబ్బందితో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తిని చాటుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విద్యుత్ సిబ్బందితో మొక్కలు నాటామని అన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాన్ని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఒక మొక్క – ఒక జీవితం అనే నినాదంతో మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ప్రజలందరూ ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కనీసం ఒక మొక్కనైనా నాటాలని స్వాతంత్ర్యం తెచ్చిన వారిని గుర్తుచేసుకుంటూ భావితరాలకు పచ్చని భవిష్యత్ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సుదేష్ణ, లైన్ మెన్ (ఎల్ఎం) ఎండి ఖాజా ఆలీ, అసిస్టెంట్ లైన్ మెన్ (ఏఎల్ఎం) లు ఆంజనేయులు, కబీర్ దాస్, సురేష్, నరేష్ లు పాల్గొన్నారు.

## ఉరుమడ్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ క్రీడా పోటీలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ బీసీ బాలుర హాస్టల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్, టీచర్ పల్లపు బుద్ధుడు సహకారంతో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉరుమడ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విజేతలకు పల్లపు బుద్ధుడు బహుమతులు, మెడల్స్, జ్ఞాపికలు, ప్రోత్సాహకాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి సాగర్ల భానుశ్రీ భిక్షం పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పల్లపు బుద్ధుడిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపని వెంకన్న, హాస్టల్ వార్డెన్ ప్రసాద్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్ గౌడ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) జిహెచ్ఎంసి మీర్పేట్ డివిజన్లో లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి హాజరై కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉచిత శిక్షణ శిబిరాలలో మహిళలు నైపుణ్యం పొంది ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజనల్ చైర్ పర్సన్ లయన్ మురళీ మనోహర్, జోనల్ చైర్ పర్సన్ లయన్ దిలీప్ కుమార్, క్లబ్ సెక్రటరీ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, కోశాధికారి లయన్ శ్రీనివాస్ రెడ్డి, చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ సుధాకర్ రెడ్డి, క్లబ్ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వేణుమాధవ్, జిల్లెలగూడ మాజీ ఎంపిటిసి ఏనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్, మరియు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, పాల్గొన్నారు .



## జాతీయ జెండాకు గౌరవ వందనం.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న దారం సతీష్ గుప్తా

**కూకట్‌పల్లి, ఆగష్టు 15 (క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో వివిధ కాలనీలు, బస్తీలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల ప్రజలు, వేడుకల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఎం.కె.ఆర్. ఫౌండేషన్ అధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గం వాణిజ్య విభాగం బీఆర్ఎస్ అధ్యక్షుడు దారం సతీష్ గుప్తా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్థానిక ప్రజలు, నాయకులు, యువత, మహిళలు, చిన్నారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగమూర్తుల సేవలను స్మరించుకోవాలి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దారం సతీష్ గుప్తా మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు అనేక మంది మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం, త్యాగాలు, దేశభక్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, కులమతాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, విద్య, ఉపాధి, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందంజలో నిలిచి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. దేశభక్తి నినాదాలతో మార్మోగిన కాలనీలు, బస్తీలు బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలతో కాలనీలు, బస్తీలు సందడిగా మారాయి. దేశభక్తి గీతాలు, నినాదాలతో కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవం, దేశానికి సేవ, ప్రజల మధ్య ఐక్యత అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ చాటిచెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రగతి, ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాలని కార్యక్రమాల్లో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రాంతాల స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులు, యువత, మహిళలు, వృద్ధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## సేవకు దక్కిన సత్కారం

### ఉత్తమ విద్యుత్ లైన్ మెన్ గా యం.డి. షరీఫ్ పాష



**చండూరు, క్రైమ్ మిర్రర్:** ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించడంలో అంకితభావంతో పనిచేస్తూ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత, సేవాభావాన్ని ప్రదర్శించిన చండూర్ టౌన్ విద్యుత్ లైన్ మెన్ యం.డి. షరీఫ్ పాషకు నల్లగొండ జిల్లా "ఉత్తమ లైన్ మెన్ గా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గారి చేతుల మీదుగా శనివారం నల్గొండలో అవార్డు అందుకున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రజలకు ముందుగా గుర్తుకు వచ్చేది విద్యుత్ లైన్‌మ్యాన్. ఎండ, వర్షం, గాలి వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజల విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో సేవలందించడం ఆయన విధినిబద్ధతకు నిదర్శనం. విద్యుత్ పని అంటే కేవలం సాంకేతిక నైపుణ్యం మాత్రమే కాదు అప్రమత్తత, భద్రత, సమయపాలన, ప్రజల పట్ల బాధ్యత కూడా ఎంతో అవసరం. ఈ విలువలను పాటిస్తూ తన విధులను సమర్థంగా నిర్వహించినందుకు యం.డి. షరీఫ్ పాషకు ఈ పురస్కారం లభించింది. అలాగే గతంలో విద్యుత్ కార్మికులు వర్షం పడినప్పుడు విద్యుత్ స్తంభాలు ఎక్కాలంటే భయపడేది. ఇటువంటి సంఘటనలు దృష్టిలో ఉంచుకొని మొట్ట మొదటిసారిగా స్తంభాలు ఎక్కడానికి ఇనుప చెప్పులు షరీఫ్ పాష కనిపెట్టినాడు. అట్టి ఇనుప చెప్పులను ప్రతి ఒక్క విద్యుత్ కార్మికులు వాడి ప్రమాదాల బారిన పడకుండా ఉంటున్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు గడువు తేదీ లోపల చెల్లించాలని లేనిచో అపరాధ రుసుము పడుతుందని. ప్రతి నెల తన సొంత ఖర్చులతో ఆటో కు మైకు కట్టి ప్రచారం చేస్తున్న తీరు పలు విద్యుత్ వినియోగదారులను మేలుకొలుపుతున్నది. అలాగే గతంలో బకాయి ఉన్నటువంటి సర్వీస్ లకు విద్యుత్ బిల్లులో గడువు తేదీ లోపల చెల్లిస్తే వారికి తన సొంత ఖర్చులతో టపారియా టెస్టర్ ను బహుకరించి విద్యుత్ వినియోదారులు గడువు తేదీ లోపల చెల్లించడానికి ప్రోత్సహించినాడు. ఒక ప్రాంతంలో విద్యుత్ సరఫరా సజావుగా కొనసాగేందుకు తెరవెనుక పనిచేసే విద్యుత్ కార్మికుల కృషి ఎంతో ముఖ్యమైనది. అలాంటి సేవా స్ఫూర్తికి గుర్తింపుగా లభించిన ఈ అవార్డు, యం.డి. షరీఫ్ పాష వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా విద్యుత్ కార్మికుల సేవలకు లభించిన గౌరవంగా భావించవచ్చు. ఈ సందర్భంగా ఆయనను నల్లగొండ విద్యుత్ సూపర్ సూపర్ డెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు గారు నల్లగొండ డి ఈ ఈ విద్యాసాగర్ , 1104 యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, చండూరు మండల విద్యుత్ అధికారి సాయి గణేష్, ఎ.డి.ఈ నాగేశ్వరరావు, జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు రాంబాబు, జే ఏ ఓ లోకేష్ రెడ్డి , బాలు, యం.డి. నిరంజన్ అలీ, షజ్జు పాష ఆయన ను అభినందించినారు.

## చండూరు చేనేత సహకార సంఘం వద్ద ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు చేనేత సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ పున్న దర్మేందర్ ఆధ్వర్యంలో శనివారం స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను చైర్మన్ పున్న ధర్మేంద్ర ఆవిష్కరించడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్రంలో ఉద్యమంలో చేనేతల పాత్ర వారు చేసిన ఉద్యమ స్ఫూర్తిని త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఆనాటి నాయకులు జాతీయ జెండాలో చేనేత రాట్నం గుర్తును కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. నేతన్నలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఆయన పులుపునిచ్చారు. చేనేత సమస్యల్ని ఇప్పటికే గుర్తించి ఒక్కోటిగా పరిష్కరించే దిశగా ముమ్మర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హులైన చేనేత కార్మికులందరికీ పింఛన్లు అందేలా చేస్తనన్నారు. చేనేత రుణాల అందజేత, గుర్తింపు కార్డుల జారీ కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, పులి పాటి ప్రసన్న, కోమటి వీరేశ, ఉభయ దేవాలయ చైర్మన్ రవిరాల నగేష్, ట్రస్టు కమిటీ సభ్యుడు గంజి వెంకటేశం, రాష్ట్ర అవార్డు గ్రహీత గంజి యాదగిరి, పాలకవర్గం సభ్యులు చెరుపల్లి కృష్ణ, గంజి అశోక్, కోమటి ఓంకారం, జూలూరు వెంకటేశం, తిరందాసు నరసింహ, తిరందాస్ శీను, ఏలె శీను, గుర్రం రాము, యువజన అధ్యక్షులు గంజి గంగాధర్, పున్న సైదులు, గంజి బిక్షం, మసన మల్లికార్జున్, రాపోలు జగదీష్, చెరుపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.